# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

-పూలమాల వేసి నివాళ్ళులర్పించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి

2 లో..




సూర్య
www.suryaa.com
బుధవారం 22, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్య కొనుగోళ్ళు జరపాలి



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్



2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 21:** జిల్లాలో ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోళ్లు జరపాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం ప్రత్యేక అధికారి, ఖమ్మం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి అధికారులతో ధాన్య కొనుగోలు, త్రాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, గనులు, భూగర్భ శాఖల లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు.

## దివంగత రాజీవ్ వర్ధంతి వేడుకల్లో మంత్రి పొంగులేటి

రాజీవ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి

2 లో..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... దివంగత దేశ ప్రధాని , భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కూసుమంచిలో మంగళవారం రాజీవ్ విగ్రహానికి పూలమాలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు.

## తలసేమియా చిన్నారుల కోసం చెన్నై షాపింగ్‌మాల్‌లో రక్తదాన శిబిరం

2 లో..



**ఖమ్మం,సూర్య, (మేజర్ న్యూస్):**
తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం చెన్నై షాపింగ్‌మాల్, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం షాపింగ్‌మాల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో షాపులో పని చేస్తున్న గుమస్తాలు, సిబ్బంది రక్తదానం చేశారు.

## జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కాలనీలో త్రాగునీటి సమస్య తీరింది..







2 లో..

## విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



2 లో..

# వైరాలోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్





వైరా.సూర్యమేజర్ న్యూస్ ౧-ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ నందు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ సురేంద్ర మోహన్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ , సివిల్ సప్లై డిఎం శ్రీలత, పరిశీలించారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలని కోరారు ఈ సందర్భంగా రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డీఎస్ఓ చందన్ కుమార్ పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు

## రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర, సూర్య మేజర్ న్యూస్: వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మధిర మండల నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ విద్యావంతుడు ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటుతో ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త అడ్వకేట్ తిరుమలరావు, మధిర పట్టణ,మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## కనుల పండుగగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం.

### కళ్యాణోత్సవంలో పాల్గొన్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కోట వెంకటకృష్ణ



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంసందర్భంగా కళ్యాణ మహోత్సవం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ బాజీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర వుద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర, నన్నెబోయిన గంగరాజు, నాగనబోయిన రామారావు, ఎండీ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ముత్తగూడెం వాసి

### భౌతిక శాస్త్రం విభాగంలో డాక్టరేట్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....పెనుబల్లి మండల వాసికి డాక్టరేట్ ప్రకటించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన నార్సింగ్ శ్రీనివాసరావుకు కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ నరసింహాచారి ప్రకటించారు. "ఏ స్టడీ ఆన్ ఫిజికల్ అండ్ కెమికల్ ప్రాపర్టీస్ ఆఫ్ సమ్ ఇరాడియేటెడ్ బయోపాలిమర్స్ " అనే సిద్ధాంత గ్రంథాన్ని డాక్టర్ ఎస్ కాళహస్తి పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తి చేశారు. ముత్తగూడెం గ్రామం నుంచి తన కూతురు శ్రీ నవ్య ఎంబిబిస్ విద్యను పూర్తి చేసిన మొదటి వ్యక్తి గుర్తింపు పొందారు. శ్రీనివాసరావు ప్రస్తుతం ఖమ్మం లోని యస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేసారు.

## పంద్రేగుపల్లిలో ఎన్ఎస్పి కాలువ ఆక్రమణ



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:**-మండల పరిధిలోని పంద్రేగుపల్లి గ్రామంలో సమీపంలో మైనర్ ఎన్ఎస్పీ కాల్వకట్ట ఆక్రమణకు గురైంది.కాల్వను కబ్జా చేసి దారి వెళ్ళకుండా మట్టి వేసినారు. సాగునీరు అందించాల్సిన ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురైంది.పంద్రేగుపల్లి మైనర్ కాలువ కట్ట సుమారు 100 మీటర్లు మేర దున్ని వేసి తమపొలములో కలుపుకున్నాడని, రైతులు ఈ ఆక్రమణపై ఎన్నెస్పీ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు, నీటిపారుదల శాఖ మండల ఏఈ విచారణ చేయగా గ్రామరైతు అయినటువంటి గురజాల రమేష్ కాలవను ధ్వంసము చేసి కట్టను తన పొలములో కలుపుకున్నాడని అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనగలరని మండల ఏఈ ఎల్ భగీరథ బాబు మండలం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినారు. ఉన్నత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## వైరాలో రాజీవ్ గాంధీ కీ ఘన నివాళి



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో ఘన నివాళి అర్పించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు.వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా నాయకులు ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ.అతి చిన్నవయస్కులైన రాజీవ్ గాంధీ 40 యేళ్ళ వయసులోనే భారత ప్రధాని గా సేవలందించారన్వారు ఆయన అనేక సంస్కరణలు తెచ్చి దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రధానమంత్రి పర్యటనలో ఉండగా కొంతమంది దుండగులు మానవ బాంబు ద్వారా హత్య చేసినారు. మరణ వార్త విన్న దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురైనారు..దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క రాజీవ్ గాంధీనే అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, చప్పిడి వెంకటేశ్వరరావు, పణితీ శ్రీను, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), గుగులోతు రాము, ఏదునూరి శ్రీను, ధార్నా రాజశేఖర్, వంకుడొతు భిక్యా, ఏదునూరి కోటయ్య, పాసంగులపటి రవి, కన్నెగంటి హుస్సేన్, కిరణ్, షేక్ జాని, , షేక్ రహీమ్, , తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జులని అత్యదిక మెజార్టీతో గెలిపించండి





**– బిజేపి నాయకులు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27న జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టబద్రుల ఎన్నికలలో బిజేపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.మంగళవారం పట్టణంలోని పలు విద్యా సంస్థల యాజమాన్యాలను , ప్రిన్సిపాల్స్ ను పట్టణ ,మండల అద్యక్షులు ఆచంట నాగస్వామి,పాలకొల్లు శ్రీనుల ఆద్వర్యంలో బిజేపి నాయకులు కలిసి ఓటు అభ్యర్ధించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు తెలిసిన మంచి మనిషి ప్రేమేందర్ రెడ్డి అని,జాతీయ భావాలతో విద్యార్థి నాయకుడిగా ఎదిగి బిజేపిలో అహర్నిశలు పనిచేస్తున్నారని ,ఉద్యోగులు, నిరుద్యోగుల గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపిస్తే పట్టభద్రులు తరపున గళం వినిపించి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ , ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,సుదర్శన మిత్రా, మండల ఉపాధ్యక్షులు వసంతరావు,యువ నాయకులు కార్తీక్ ,నాగరాజు ,సర్వేశ్వరరావు ,విజయ్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలతో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో విఎం బంజర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ముఖ్యంగా రక్షణ, సైన్స్, కంప్యూటర్ టెక్నాలజీ, కమ్యూకేషన్ ఆదారిత పరిశ్రమల దిగుమతి సుంకాలు తగ్గించి దేశంలో కంప్యూటర్ టెక్నాలజీ వ్యవస్థను ప్రవేశ పెట్టారని అన్నారు.1986 లో జవహర్ నవోదయ విద్యను ప్రవేశపెట్టి 6 వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు ఉచిత విద్యను ప్రవేశ పెట్టారని.. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ ఈడ కమలాకర్, వంగా వెంకటేశ్వర్లు, గోగినేని రమేష్, మామిళ్ళ సత్యనారాయణ, బుక్య రాజా బాబు, బల్లి కాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థిని కి సహాయం అందించారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన అనంతోజు భాస్కర్ కుమార్తె అనంతోజు సౌమ్య గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. చికిత్సకు సుమారు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. విషయం తెలిసి పెనుబల్లి మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి రూ.37 వేలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వివి రామారావు, వనమా నాగేశ్వరావు, రవికుమార్, నాళ్ళ సురేష్ బాబు, పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు**

మధిర, సూర్య మేజర్ న్యూస్:ఖమ్మం, వరంగల్,నల్గొండ, ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాల బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీర్మానం మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శీలం నరసింహారావు పిలిపించారు. మధిర స్థానిక బొడేపూడి భవనంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని సీపీఐ(ఎం)రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని తెలిపారు. మతోన్మాద బీజేపీ పార్టీని నిలువరించేందుకు ఇండియా బ్లాక్ కూటమి కాంగ్రెస్ పార్టీ శాసనమండలి అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తేలపోలు రాధాకృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పడకండి మురళి, సిఐటియు మండల నాయకులు వడ్రాణపు మధు తదితరులు పాల్గొన్నారు.



## విధ్యావంతుడుకే పట్టం కట్టండి.

**బ్లాక్ మెయిలర్ మల్లన్న ను నమ్మొద్దు**

**ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికలలో బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని అత్యదిక మెజారిటీ తో గేలిపించాలనీ.జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.
వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ చింతకాని మండల నాయకులతో సన్నాక సమావేశం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ విద్యావంతుడు ప్రశ్నించే గొంతు ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును రాకేష్ రెడ్డి కి వేపించి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అన్నారు మాయమట్లలతో ప్రజలను ముద్దుపెడుతున్న తీన్మార్ మల్లన్న ఓడించాలని అన్నారు. ఈ సమావేశంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త అడ్వకేట్ తిరుమల రావు, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వేంకట రామయ్య, మంకెన రమేష్, చెబ్రోలు మల్లికార్జున రావు, మోదుగుల నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, జెరిపోతుల రవీంద్ర,కొండలు, బాబు తదితర ముఖ్య నాయకులు హాజరైనారు.

## 5 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిదిలోని సదాశివునిపేట శివార్లలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న సుమారు 5 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు సి.ఐ కిరణ్ పర్యవేక్షణలో పట్టణ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదాశివుని పేట గ్రామానికి చెందిన కర్నాటి భద్రం అనే వ్యక్తి 7747 నెంబర్ గల ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారం మేరకు దాడి చేయగా సదాశివునిపేట శివార్లలో గల తుమ్మల చెరువు సమీపంలో పట్టుబడ్డాడని, ఆటోలో సుమారు 5 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిపారు.ఆటోను సీజ్ చేసి, భద్రంపై 6 కేసు నమోదు చేయటం జరిగిందన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (21) :**

పట్టణంలో అంబేద్కర్ నగర్ యెదుట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బారతరత్న భారత దేశ



మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా, రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, రాజీవ్ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ దే నని, అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, లింగనబోయిన పుల్లారావు, మేకల సాంబశివరావు,లక్కినేని రమేష్, ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు , నల్లగట్ల కిషోర్, భూక్యా శివకుమార్ నాయక్, యం పీ టీ సీ సభ్యులు గోపి రెడ్డి, మట్టా రామకృష్ణ, తిప్పారెడ్డి, రామ నరసింహారావు,వెంకటేశ్వరరావు, బాజీ, చిరంజీవి, దంతాల రవికుమార్,మేకల సురేష్, తురాబలి దేవవరపు అభిలాష్, పెద్దబోయిన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, పసుపులేటి శ్రీనివాసరావు, ఆర్ యం పీ భాస్కర్, మాడిశెట్టి శ్రీనివాసరావు, బద్రి వీరయ్య మహిళా నాయకురాలు, దేవభక్తిని కృష్ణకుమారి, షేక్ జమాల్ షరీఫ్,బానోత్,పంతులు, ముత్తయ్య,కరుణాకర్, ఆళ్లకుంట నరసింహారావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యెనోష్ సేవలు అభినందనీయం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (21) :**



పట్టణంలో గల చంద్రుపట్ల రోడ్డులో నివాసం ఉంటున్న రేవ యేనోష్ కుమార్ (సెక్రటరీ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఏ ఐ సీ సీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు) మంగళవారం రోజు రోజుకు పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందికి గురి కాకుండా ఉండాలనే ఉద్దేశ్యముతో కల్లూరు బస్టాండు లో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా వారు మజ్జిగ పంపిణీ చేశారు. అందులో భాగంగా సత్తుపల్లి టీం ప్రయాణికులు యేనోష్ కుమార్ కు ప్రత్యేకంగా శుభాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యేనోస్ కుమార్ ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# అమ్మేయడానికి ఈ దేశంలో మిగిలింది మనమే..

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయి.**
**-నా దృష్టిలో మీరే దేవుళ్ళు... ఒక్క అవకాశం ఇవ్వండి....**
**-తీన్మార్ మల్లన్న**



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన పట్టభద్రుల సమావేశంలో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ సోదరులారా ఇవాళ పట్టభద్రుల ఉపఎన్నిక ఈ ఉపఎన్నిక ఎందుకోసమొచ్చిందో తెలుసా బిఆర్ఎస్ పార్టీ మాకు చేతకాదు ఈ ఎమ్మెల్సీ పదవి మేము నిర్వహించలేము అని కెసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి ప్రజలను పిచ్చి వాళ్ళను చేయడం వలన ఈ ఉప ఎన్నికలు వచ్చాయన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ స్థానానికి 9 సంవత్సరాల పాటున ఎమ్మెల్సీగా చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కొత్తగూడెంలో ఉన్నటువంటి ఏ ఒక్క పట్టభద్రుడుని అయిన కలిసారా, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒకరి అన్న కనీసం ముఖ్యమంత్రితో అపాయింట్మెంట్ ఇప్పించిండా, ఒక్క ఉద్యోగి బాధలను, ఉద్యోగుల కష్టాలు ఏంటి నిరుద్యోగుల తిప్పలేంటి ఎప్పుడైనా ఆలకించార అని అన్నారు. పట్టభద్రుల ఆశయాలను నడిరోడ్డు మీద వదిలిపెట్టినోడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఈ పట్టభద్రులకు మాకు సంబంధం లేదని వెళ్ళిపోయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, వాళ్ళ పార్టీ ఈ కొత్తగూడెం చౌరస్తాకి వచ్చి ఆ చౌరస్తా దగ్గర ముక్కు నెలకు రాసి క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని లేదంటే వారికీ ఓటు అడిగే హక్కు లేదు అని ఆయన మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని ఇంతవరకు ఏ రోజు నేను చూడలేదని, ఎన్నికల్లో ఓటమి చెందినప్పుడే అతన్ని చూడడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థికి ఎమ్మెల్సీ టికెట్ రావాలన్నా, బిజెపి అభ్యర్థికి టికెట్ రావాలన్నా వారి కోసం కూడా ప్రశ్నించింది తానే అని, మేము ప్రశ్నిస్తున్నామని ప్రగల్భాలు పలికే వారికి టికెట్ల కేటాయింపులో వారి తరుపున ప్రశ్నించిన గొంతుక తనదేనన్నారు. 2014 లో కేసీఆర్ చేతులో తెలంగాణను, నరేంద్ర మోడీ చేతిలో భారతదేశాన్ని పెట్టినప్పుడు పెట్రోల్ ధర రూ 60 లుగా ఉండేదని గడిచిన పది సంవత్సరాల కాలంలో వారి వద్ద నుంచి పరిపాలన మనకు చేరే సమయానికి ప్రస్తుత పెట్రోల్ ధర రూ 110 రు చేరిందని, అదేవిధంగా రూ 400 లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ 1200 లకు అమాంతం ధరలను పెంచి అభివృద్ధి చేసినట్లు చెప్తున్నారన్నారు. అంతేకాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఒక కోటి ఉద్యోగాలను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. బిజినెస్ స్టాండర్డ్ లెక్కల ప్రకారం 2020 ఐదవ సంవత్సరం వరకు మరో 50 వేల ఉద్యోగాలను రద్దుపరిచే దిశగా మోడీ ప్రభుత్వం ప్రణాళికను కూడా సిద్ధం చేస్తున్నట్లు నివేదికలు ఉన్నాయన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉన్నారని చివరకు అమ్మడానికి మిగిలింది ఈ దేశ ప్రజలే మిగిలారు అని అన్నారు. బిజెపి అభ్యర్థి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు చేసే అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నాడన్న కారణంతో తన పై వందల కేసులను మోపింది తెలంగాణ ప్రభుత్వం కాదా...? కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాదా అంటూ విరుచుకుపడ్డారు. దొంగ కేసులు పెట్టి తనను జైల్లోకి పంపారన్నారు. తన ఆఫీసు పై దాడి చేసి, ధ్వంసం చేసి, హత్యాయత్న ప్రయత్నం చేసింది కెసిఆర్ అని ప్రజలందరికీ తెలుసునానన్నారు. తన ఇంటి సమస్య తన సమస్యల పై తానేనెప్పుడూ పోరాడలేదని ప్రజా సమస్యల కోసం, ఉద్యోగస్తులు, రైతులు, విద్యార్థుల కోసం పోరాడే వ్యక్తిని అని అన్నారు. పదేళ్లపాటు రాష్ట్ర ప్రజల రక్తాన్ని పీలుస్తూ, రాష్ట్ర సంపదను దోచుకుంటూ, ఎక్కడికక్కడ దోచుకుంటూ పరిపాలన చేసింది మీరు కాదా అని బిఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. ధరణి పేరుతో, మూడెకరాల భూమి పేరుతో, నిరుద్యోగ భృతి పేరుతో, పోడు పట్టాల పేరుతో, రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తా అంటూ కెసిఆర్ చేసిన పాపాలంటూ ఎద్దేవా చేశారు. రెండ కోట్ల ఉద్యోగాల పేరుతో కేంద్రం, 2 లక్షల ఉద్యోగాల పేరుతో రాష్ట్రం ప్రభుత్వం ప్రజలను మోసం చేశాయన్నారు. తాను మాత్రం 200 మంది చిన్నపిల్లల ఆపరేషన్లు చేయించి, ఉచితంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నానని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేస్తున్నానన్నారు. తన వెన్నంటే ఉండి తనను ముందుకు నడిపింది కొత్తగూడెం గడ్డ అంటూ గతంలో జరిగిన ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ నకిలీ ఓట్ల ద్వారా నాపై గెలవలేమని భావించిన గత ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడి తనను ఓటమి పాలు చేసిందన్నారు. గత ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలను మోసం చేసి మధ్యలో వదిలేసి వెళ్లారన్నారు. అలాంటి వారిని ప్రజలు దూరంగా ఉంచాలని అన్నారు. తన దృష్టిలో ప్రజలే దేవుళ్ళు అంటూ మీ అమూల్యమైన ఓటును తనకు వేసి చట్టసభకు పంపాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ ఎం పి అభ్యర్థి రఘురామసహాయం, జిల్లా పరిషత్ చైర్ మెన్ కంచర్ల చంద్ర శేఖర్, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు డోర్నాలపాపారావు, కోనేరు సత్యనారాయణ, ఎడవల్లి కృష్ణ, నియోగక వర్గ ఇన్ ఛార్జ్ తుళ్లూరు బ్రహ్మయ్య,ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ నాగ సీతారాములు, నూకల రంగారావు, కొత్వాల శ్రీనివాసరావు, ఆళ్ల మురళి,తూము చౌదరి, ఉకంటి గోపాల రావు, సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, చీకటి కార్తీక్, విప్లవ రెడ్డి,సుందరిలాల్ కోరి,వీరబాబు, గొల్ల శ్రీను,కౌన్సిలర్ వై శ్రీనివాస రెడ్డి, జెవి ఎస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## వీసీగా దళితుడిని నియమించాలి- పిల్లి రవివర్మ



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్) దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా నియమించాలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల ఓయూ చరిత్రలో ఇంతవరకు దళిత సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి వీసీ పదవి దక్కలేదన్నారు. యూనివర్సిటీ వీసీ పదవీకాలం ముగించడంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన వీసీల నియామక ప్రక్రియ చేపట్టే విషయంలో ప్రభుత్వం దళిత సామాజిక వర్గానికి వీసీ పదవి అప్పగించాలన్నారు .గడిచిన వందేళ్లుగా పాలకవర్గాలు బీసీలు, ఓసీలకు వీసీ పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి ఈసారి ఓయూ వీసీగా దళిత సామాజి క వర్గానికి చెందిన వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు.

## బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని ప్రభుత్వ- ప్రైవేటు కార్యాలయాల్లో బిజెపి మండల అధ్యక్షులు ఈదూరి దేవి బాల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రమోదరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థి- నిరుద్యోగుల- ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని శాసన మండల కి పంపిస్తే సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల జనరల్ సెక్రటరీ నాగళ్ళ నరసింహారావు, సాయికుమార్ , ఇన్చార్జ్ తుమ్మల నాగేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగ వృద్ధి కి రాజీవ్ గాంధీ బాటలు వేశారని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనిదాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్సా వెంకటేశ్వరరావు భూక్యా చెన్నయ్య, కల్లోజు నర్సింహ, రుంజ శ్రీను, బోడ పద్మ, టిడిపి మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రకాల వరి ధాన్యాం కు బోనసు చెల్లించాలి




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- రైతాంగానికి అన్ని రకాల వరి ధాన్యం కు 500 రూపాయలు బోనసు చెల్లించాలని, అదేవిధంగా రైతులకు ఎరువులు ,విత్తనాలు సకాలంలో సరపరా చేయాలని, అన్ని రకాల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం టేకులపల్లి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగులోతు రామచందర్, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు మాట్లాడారు .రైతాంగం పండించిన అన్ని రకాల వరి ధాన్యం కు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 500 రూపాయల బోనస్ చెల్లించాలని కోరారు .అదేవిధంగా రైతులకు వ్యవసాయ సీజను ప్రారంభం అవుతున్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు ,విత్తనాలు సకాలంలో అందించాలని కోరారు. రైతుల అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, కుటుంబాన్ని బేసిక్ గా కాకుండా కుటుంబంలో తీసుకున్న ప్రతివారికి రుణం మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం కుటుంబాన్ని బేసిగ్గా తీసుకొని ఒక్కరికే రుణమాఫీ చేస్తామని అంటున్నారని రుణం తీసుకున్న ప్రతి రైతుకు మాపి వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగానికి ఇచ్చిన హామీ అమలుకై రైతాంగ ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ధరావత్ వెంకన్న, భానోత్ వెంకట్రాం,గుగు లోతు చంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి ని స్థానిక బస్టాండ్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షులు రజాక్ ,21వ వార్డు నాయకులు మాద శ్రీరాములు రాజీవ్ గాంధీ చిత్రాటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ భారతదేశాన్ని నూతన శకంలో నడిపించింది అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీనని, ఐటి రంగాన్ని విస్తరింపజేసి కోట్లాదిమంది నిరుద్యోగులను ఆదుకున్నారని అంతేకాకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాజీవ్ గాంధీ కుటుంబం దేశ ప్రజలకు జీవితాలను అంకితం చేశారని రజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మోరే రమేష్, కౌన్సిల్లర్ లు పి. లక్ష్మన్,టి. లక్ష్మన్ లు పాల్గొన్నారు.



# సూర్య కథనాలకు స్పందించిన మున్సిపాల్ అధికారులు


సూర్య

అనుమతులు లేని అక్రమ కట్టడాలని తొలగించాలి..





**–అధికారుల చర్యలకు హర్షం వ్యక్తం చేసిన మాజీ కౌన్సిలర్... లక్ష్మీబాయి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్): మే 20వ తేది సూర్య దినపత్రికలో అనుమతి లేని అక్రమ కట్టడాల తొలగించాలంటూ వచ్చిన వార్త కథనాలకు ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డ్ లో గల ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన అక్రమ కట్టడాలపై అదే విధంగా మినీ వాటర్ ప్లాంట్ పేరుతో నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ వార్డు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి నెలకొందని, నిర్మాణాలతోపాటు బోరును సైతం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించడం చేసారనే విమర్శలు కూడా వచ్చాయి. 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు జరగాల్సి ఉండగా వాటిని సైతం లెక్కచేయకుండా నిర్మాణాలు చేపట్టడంతో ఉన్నతాధికారుల దృష్టికి అదేవిధంగా కొత్తగూడెం శాసనసభ్యుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అని లక్ష్మీబాయి తెలిపారు. వీటిపై స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించారని నిర్మాణ దశ లో ఉన్న గది ని కూల్చివేయడం జరిగిందన్నారు. మున్సిపల్ అధికారుల చర్యలకు 24వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులు తీసుకున్న నిర్ణయం హర్షనీయమని భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పునరావృతం కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సకల సౌకర్యాలు కల్పిస్తూ గట్టి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాలని ఆమె తెలిపారు.

## సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ విడుదల



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ విడుదలైనట్లు మంగళవారం సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆరెల్లి కృష్ణ తెలిపారు. కామ్రేడ్ అశోక్ పై పూసపల్లి కుట్ర కేసు మోపి నేటి వరకు ఖమ్మం జిల్లా జైలులో నిర్బంధించారని, అశోక్ పై మోపిన తప్పుడు కేసులు అన్నింటికీ మహబూబాబాద్, ఇల్లందు, కొత్తగూడెం కోర్టులలో న్యాయమూర్తులు బెయిల్ మంజూరు చేయడంతో 98 రోజుల తర్వాత నేడు విడుదల అయ్యాడని ఆయన తెలిపారు. న్యాయవాదులు ఎం సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, సింగ్ ఉపేందర్ లు రిస్కు తీసుకొని బెయిల్ మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విప్లవకారులను నిర్బంధించి శారీరకంగా, మానసికంగా, ఇబ్బందులకు గురిచేసినంత మాత్రాన విప్లవ కార్యచరణ నుండి వైదొలగేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరికి ఉండాలి

**–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం కరకవాగులో పెద్దమ్మతల్లి అమ్మవారి గుడి ప్రధమ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామం, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని అన్నికులాల వారు గ్రామ దేవతల ఆలయాలను నిర్మించి, పూజించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ నూకల రంగారావు, స్థానిక నాయకులు భట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.





## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

**–నకిలీ విత్తనాలను విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు**

**– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) –రైతులు నకిలీ విత్తనాల ముఠాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులతో కలిసి సమన్వయం పాటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు.కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం ద్వారా సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తన దుకాణాలలో తనిఖీలు చేపట్టే విధంగా పోలీసు అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.రైతులకు మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా చేసి నకిలీ,కల్తీ విత్తనాలను సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,వారిని అరికట్టడంలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తనాలు దుకాణాల యజమానులకు పలు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ లు లేకుండా దుకాణాలను నడిపినా,రికార్ధులను సరైన పద్దతిలో మెయింటైన్ చేయకపోయినా,నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందని తెలియజేసారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.నకిలీ విత్తనాలు ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు,మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం,మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను,సరఫరాను అరికట్టడం జరిగుతుందని తెలిపారు.

## భారత ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

**–డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –భారతదేశ ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని డీసీఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు పలువురు నాయకుకు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం నుండి ప్రధాని అయి దేశం కంప్యూటర్, ఐటీ రంగాల్లో ప్రపంచ ఖ్యాతిని ఇనుమడింపజేసిన వ్యక్తి రాజీవ్ అని కొనియాడారు. అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేసినప్పుడే రాజీవ్ ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,ఎల్ డి ఎం కన్వీనర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు జమ్ముల సీతారాంరెడ్డి, కనగాల నారాయణ,ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్, దొప్పలపూడి సురేష్ బాబు, హెచ్ మధు, భూక్యా గిరి ప్రసాద్, పూసల నరహరి, కాపర్తి వెంకటాచారి, సడన్ రామకృష్ణ, పులి సత్యనారాయణ, శిరసాని రమణ, దారా చిరంజీవి, పూసల రమేష్, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, చాంద్ పాషా, యర్రంశెట్టి మధు, సూర్య కిరణ్, పబోలు నాగేశ్వరరావు, అరిగె గోపి, అజ్మీరా రమేష్, పాసనాల శ్రీను, హుస్సేన్ నాయక్, సందు ప్రభాకర్, కోలేటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**-55 పోలింగ్ కేంద్రాలకు 312 మంది ఎన్నికల సిబ్బంది**





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టపద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం శ్రీరామచంద్ర సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 55 పోలింగ్ కేంద్రాలకు గాను మొత్తం 312 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని దానిలో పి ఓ లు 76, ఏపీవోలు 76 , ఓపిఓ లు 160 మంది ఉన్నారని తెలిపారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ 27న రిసెప్షన్ సెంటర్ ఇక్కడే ఉంటుందని ఆమె తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చెయ్యాలని , ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా సిబ్బంది కి పోలింగ్ సామాగ్రిని పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా , లేదా అన్నది సరి చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసులు సిబ్బందిని తరలించేందుకు వాహనాలను సిద్ధం చేయాలని, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సమక్షంలో 20 కుటుంబాలు సిపిఐలో చేరిక

**-ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే.**
**-సమస్యల పరిష్కారమే సిపిఐ అజెండా**
**-సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.**



పాల్వంచ ,సూర్య(మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని ఉల్వనూరు ఉమ్మడి గ్రామపంచాయతీ నుండి సిపిఐ లో చేరికలు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్ఫూర్తి తో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సారథ్యంలో ఉల్వనూరు ఉమ్మడి గ్రామపంచాయతీకి చెందిన వజ్జా వాసు, పాయం నగేష్, కాలం అనిల్, పూనెం సాయి, వజ్జా కృష్ణ, కాలం నర్సిమారావు, అంబటిబాబు మరో 20 కుటుంబాలు సిపిఐలో మంగళవారం చేరారు. పార్టీ కండవలు కప్పి వారందరినీ సాదరంగా పార్టీలోకి సాబీర్ పాషా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వేములపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే లాల్ పాషా, జకరయ్య, దారా శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, ఆలెం సమ్మయ్య, వజ్జ నారాయణ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు లోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి

**-జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్**





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - మే నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 136 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, 1,33 000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటివరకు 1,24,000 మెట్రిక్ టన్నుల ధాన్యమును 2081 రైతుల వద్ద నుండి కొనుగోలు చేశామని దీనికిగాను రూ 24 కోట్లు రైతులకు జమ చేశామని జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ సందర్భంగా సురేంద్రమోహన్ మాట్లాడుతూ ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నెలాఖరులోగా మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం డెలివరీకి సంబంధించి నా వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్టీవో కిషన్ రావు, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జీసీసీ డివిజనల్ మేనేజర్ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ని దర్శించుకున్న జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తెలిపారు. మంగళవారం పాల్వంచ మండలం కరకవాగులో పెద్దమ్మతల్లి అమ్మవారి గుడి ప్రధమ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని అన్నికులాల వారు గ్రామ దేవతల ఆలయాలను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బట్టు మురళి, బోడ దివ్య, బట్టు ప్రవీణ్ సింగోబోని శ్రీలక్ష్మి ' వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి



**సుజాతహానగర్, సూర్య(మేజర్ న్యూస్) -** సుజాతనగర్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ మంగళవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం 20 % గా ఉన్నట్లు గుర్తించి, తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం నిర్ణీత తేమశాతం17% వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు.కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పానులతో కప్పి ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం సుజాతనగర్ లో గల శ్రీ దుర్గా పారాబోయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని సకాలంలో సి.ఎం.ఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో డి ఆర్ డి ఓ విద్యాచందన, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాథ్ బాబు , జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి , జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్మశానానికి వెళ్ళే రహదారి ఎక్కడ

**- చెత్త చెదారంతో నిండిపోయిన రహదారి**
**- మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించాలి**
**- స్వచ్ఛంద కార్యకర్త తాండ్ర నాగబాబు**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - రామవరం గోధుమవాగు పక్కన కోటి రూపాయలతో నిర్మించిన వైకుంఠధామంకు వెళ్లాలంటే వెళ్లే పరిస్థితి కనపడటం లేదని మున్సిపల్ అధికారులు ఆ చెత్తను తొలగించాలని స్వచ్ఛంద కార్యకర్త తాండ్ర నాగబాబు డిమాండ్ చేశారు. గోధుమవాగు వద్ద గల వైకుంఠధామం రోడ్డు మొత్తం చెత్తాచెదారం తో నిండి ఉన్నది దుర్వాసన వెదజల్లుతుంది మున్సిపాలిటీలోని చెత్త మొత్తం ఈ రోడ్డుపైనే పడ వేస్తున్నారు. అంతేకాకుండా కోళ్ల వ్యర్థాలు చేపల వ్యర్థాలు హాస్పటల్ సంబంధించిన వ్యర్థాలు అన్ని కూడా ఈ రోడ్డుపైనే పడవేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు కూడా ఈ దారిలోనే పోస్తున్నారు జంతువులు చనిపోయిన ఈ రోడ్డుపైనే పడవేస్తున్నారు చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారాలు చేసే సమయంలో వచ్చిన బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు వైకుంఠ దామం దగ్గర



ఉండలేని పరిస్థితి ఉన్నది కాబట్టి మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానిక ఎమ్మెల్యే



చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

## ప్రధమ ప్రాధాన్యత ఓటును బిజెపి అభ్యర్థికే వేయాలి

**- పట్టభద్రుల ఓటును నిర్వీర్యం చేసిన పల్లా...**
**- బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఉద్యోగస్తులను తమ ఓటు మొదటి ప్రాధాన్యత ఒకటి ఒకటో నెంబర్ పై ఓటు వేయాలని బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఉద్యోగస్తులను అభ్యర్థించారు. మంగళవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగాకిరణ్ ఆధ్వర్యంలో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్దుల బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈనాడు తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని తెలియపరిచారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా చేసి పట్టబద్రుల ఓటుని నిర్వీర్యం చేశారని, నేడు టిఆర్‌ఎస్ పార్టీ మళ్లీ వచ్చి ఓటు అడగటం సమంజసం కాదని టిఆర్‌ఎస్‌కు ప్రజలు పక్కకు పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు వాగ్దానాలతో గద్దెనెక్కి నేడు ఆ వాగ్దానంలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయకుండా, అవినీతి అసమర్ధత వ్యక్తిని నిలబెట్టి ఓటు అడగటం ఎంతవరకు సమంజసం కాంగ్రెస్ అభ్యర్థి గురించి నేను చెప్పనవసరం లేదన్నారు. మోడీ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందని మోడీ అంటే అభివృద్ధి, మోడీ అంటే ఒకే మాట రెండో మాట చెప్పడం జరగదన్నారు. బిజెపి అభ్యర్థి అయిన నన్ను ఒకటో నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీర సీతారాం నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్, అసెంబ్లీ ప్రబారి కొడగంటి రమేష్, జీవీకే మనోహర్, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, నరేంద్రబాబు, బి ఎం ఎస్ నాయకులు మాధవ నాయక్, పవన్ కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ పిల్లి రాజేశ్వరరావు, రాయుడు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, శ్రీధర్ యాదవ్, బైరీ నిర్మల దేవి, గూడా విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నకు చట్టసభకు పంపుదాం

**-ఓటు అడిగే హక్కును కోల్పోయిన బీజేపీ, బీఆర్ఎస్**
**-పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించాలి**
**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- జర్నలిస్టు వృత్తిని ఆయుదంగా చేసుకొని ప్రజావ్యతిరేక పాలకులను నిలదీస్తుమన తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని, ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం ఏర్పాటు చేసిన మిత్రపక్షాలు, పట్టభద్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రెండుకోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్‌ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. మధ్యలో కాడి వదిలేసిన బిఆర్‌ఎస్ పార్టీకి, ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటుఆడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ మెన్ కంచర్ల చంద్ర శేఖర్, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు డోర్నాలపాపారావు, కోనేరు సత్యనారాయణ, ఎడవల్లి కృష్ణ, నియోగక వర్గ ఇన్ ఛార్జ్ తుళ్లూరు బ్రహ్మయ్య,ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ నాగ సీతారాములు, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న నూకల రంగారావు, కొత్వాల శ్రీనివాసరావు, ఆళ్ల మురళి,తూము చౌదరి, ఉకంటి గోపాల రావు, సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, చీకటి కార్తీక్, విప్లవ రెడ్డి,సుందరిలాల్ కోరి,వీరబాబు, గొల్ల శ్రీను,కౌన్సిలర్ వై శ్రీనివాస రెడ్డి, జెవి ఎస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్బిఐ బ్యాంక్ ఖాతా దారుల ప్రయోజనాలను సేఫ్టీన్ ఆలోచిస్తుంది

**-ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కలిగి ఉండాలి**
**-20 లక్షల బీమా చెక్కు అందజేత**
**-రీజనల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ**



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఎస్బిఐ అనేది ప్రభుత్వ రంగ బ్యాంకు ఎప్పుడు కూడా ఖాతాదారుడి ప్రయోజనం సేఫ్టీని ఆలోచిస్తుందని కస్టమర్కి ఉపయోగపడే విధంగా అనేక రకాలుగా ప్రయోజనాలను అందజేస్తుందని కొత్తగూడెం రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ అన్నారు. మంగళవారం రుద్రంపూర్ ఎస్బిఐ బ్రాంచ్ లో 20 లక్షల చెక్కును ప్రమాదంలో మరణించిన ఖాతాదారుడి నామినీకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రుద్రంపూర్ ఎస్బిఐ బ్యాంకులో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి దూదిమెట్ల లింగయ్య ఖాతా కలిగి ఉన్నాడు. 2023 సంవత్సరం డిసెంబర్ 25న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో లింగయ్య మరణించాడు. రుద్రంపూర్ ఎస్బిఐ బ్యాంకు లో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీని లింగయ్య కలిగి ఉన్నాడు. ప్రమాదంలో లింగయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్ ఎం మిద్దెల సత్యనారాయణ చేతుల మీదుగా లింగయ్య భార్య జయలక్ష్మి కి 20 లక్షల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆర్ ఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని ఆయన ఖాతాలను కోరారు. కుటుంబ సభ్యులు పెద్దను నమ్ముకొని వారి కుటుంబ సభ్యులు ఉంటారని బీమా చేయడం వలన కుటుంబ పెద్ద అనుకొని సందర్భాల్లో మరణించినట్లయితే కుటుంబ సభ్యులకి బీమా సొమ్ము ఆర్థికంగా ఎంతో కొంత తోడ్పాటును ఉంటుందన్నారు రుద్రంపూర్ బ్యాంక్ మేనేజర్ చుండూరు వెంకటేష్ మాట్లాడుతూ ఎస్బిఐ ఖాతా బ్యాంకులో జనరల్ ఇన్సూరెన్స్ , పాయ మ్యూచువల్ ఫండ్స్, ఎస్ బి వై , పి ఎం ఎసిబి వై , పి ఎం జె జె బి వై , ఇతర పాలసీలు కలిగి ఉన్నాయని వీటిపై అవగాహన కోసం మా బ్యాంకు సిబ్బందిని గాని మేనేజర్ ని గాని అడిగితే తెలుసుకొని ఏదైతే మీకు వర్తిస్తుందో ఏదైతే మీకు బాగుంటుంది దానిని మీకు మా సిబ్బంది ద్వారా తెలుసుకొని చేయించుకోవచ్చు అన్నారు ఖాతాదారులకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ సిబ్బంది ముందు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది లోన్ మేనేజర్ గుగులోత్ వెంకన్న, శశి ప్రీతం, హనుమంతు సిఎస్పి నిర్వాహకులు సింగం అరుణ్ కుమార్ రాజేష్, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## మొండికుంటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ఆశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) మండలాపరిధిలోని మొండికుంట లోని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను స్థానిక ఎంపిటిసి కమటం నరేష్ ఆధ్వర్యంలో మొండికుంట పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొండికుంట గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ జెండా ఎగురవేశారు. నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షాబీర్ హుస్సేన్ అనారోగ్యంతో మృతి

- తెలంగాణ జేఏసీ కన్వీనర్ గా పలు ఉద్యమాలు
- మృతి పట్ల పలువురు ప్రముఖుల నివాళులు





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ సాబీర్ హుస్సేన్ (65) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. షాబీర్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించారు. అప్పటి ఉమ్మడి చంద్రుగొండ మండలంలో తెలంగాణ జేఏసీ మండల కన్వీనర్ గా ఉద్యమాన్ని ఓ తాటిపై నడిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగానే కాంగ్రెస్ పార్టీని ఎంతోమంది వీడిన తాను వీడకుండా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చారు. దేశంలో ప్రధాని మోడీ అవలంబిస్తున్న వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి పలు కేసులు సైతం ఎదుర్కొన్నారు. మండలంలో అందరితో కలివిడిగా ఉంటూ వివాదరహితుడు పేరు పొందారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, రాష్ట్ర మాజీ మంత్రులు జలగం ప్రసాద్ రావు, శంభాని చంద్రశేఖర రావు, కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి లకు ప్రియ శిష్యుడుగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురవటంతో వారి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు గత కొంతకాలంగా హైదరాబాదులోనే చికిత్స పొందుతూ నేడు తుది శ్వాస విడిచారు. హుస్సేన్ కు భార్య మైమున్నీషా బేగం, ఆరుగురు సంతానం ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆయన పార్థీవ దేహం పై పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. పలువురు నివాళులు.

షాబీర్ హుస్సేన్ మరణ వార్త తెలియగానే అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, సుంద్రు విజయ్, వనమా గాంధీ, భీముడు, ఉప్పతల ఏడుకొండలు, కొదుమూరి దయాకర్, కేశబోయిన నరసింహారావు, ఫజల్ బక్షి, అన్వర్, యాకూబ్, వసీం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), మేడా మోహన్ రావు, మరుకుల్ల సత్యనారాయణ, నరుకుళ్ళ వాసు, చాపలమడుగు రామరాజు, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, రాయి రాజా, పెద్ద వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొర్రా కేశవరావు, రామనాథం, న్యూడెమోక్రసీ నాయకులు ఎస్కే ఉమర్, వరికూటి వెంకట్రావు, తదితరులు నివాళులర్పించారు.

# ప్రపంచం మెచ్చిన ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ.

- రాజీవ్ గాంధీ జీవితం భావితరాలకు ఆదర్శం.
- తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీ తో గెలిపించండి.
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జీవితం, భావితరాలకు ఆదర్శమని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం పిలుపునిచ్చారు. మంగళవారం రామనాథం ఆధ్వర్యంలో బయ్యారం గ్రామంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నిరుద్యోగ ఉద్యోగ పట్టభద్ర ఓటర్లను కోరారు. ప్రజా గొంతుకై నిత్యం ప్రజల సమస్యల తరపున తన గళం వినిపించే తీన్మార్ మల్లన్నను ఆదరించాలని, ఓటు గలిగిన ప్రతి ఒక్క పట్టభద్రులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్య ఓటును మల్లన్నకే వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావ్, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్, కొరస ఆనంద్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పొనగంటి మల్లయ్య, గంగిరెడ్డి సంజీవ్ రెడ్డి, బోడ రమేష్, జక్కా వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, తాళ్లూరి కాంతారావు, కొండేరు పుల్లయ్య, స్వతంత్ర రెడ్డి, బోడ లక్ష్మణరావు, కొమరం రమేష్, రామ్మోహన్, మద్దెల సమ్మయ్య, ఏసు పాల్గొన్నారు.



# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెంక్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)- కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ వీరన్న కుటుంబానికి మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో రూ 4,లక్షలను చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,సభ్యులు సుధాకర్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి,జూనియర్ అసిస్టెంట్ మధు,తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి.

-సీపీఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) - ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని,సీపీఐ అశ్వాపురం మండలం కార్యదర్శి, అనంతనేని సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, వేల్పుల మల్లికార్జున్,సిపిఐ అశ్వాపురం మండలం సహాయ కార్యదర్శులు మేలాపూర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, అక్కనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, రెడ్డిబోయిన వెంకన్న, చలికాని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎస్ ఆర్ జె సీ ఎంట్రన్స్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన జిహెచ్ఎస్ - విద్యార్థి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రానికి చెందిన శాగంటి రాము (లేటు), రజిత దంపతుల కుమారుడైన శాగంటి హరీష్ ఇటీవల జరిగిన టీఎస్ ఆర్ జె సీ ఎంట్రన్స్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి ఏన్కూరు కళాశాలలో బైపీసీ గ్రూప్ లో సీటు సాధించాడు. ఓపెన్ కేటగిరిలో సెలెక్ట్ కావడం పట్ల జి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్, టీచర్స్, తల్లి, టేకులపల్లి పలువురు పెద్దలు అభినందించారు.

# అంగన్వాడీల్లో టేక్ హొూమ్ రేషన్ అందించిన సిడిపిఓ రేవతి



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండలపరిధిలోని హేమచంద్రపురం, జగన్నాధపురం సెక్టార్ ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రాన్ని పాల్వంచ ప్రాజెక్ట్ సీడీపీవో రేవతి సోమవారం సందర్శించి చేసి లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టేక్ హొూమ్ రేషన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ స్థానిక అంగన్వాడీ టీచర్ గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు



# ఖరీఫ్ సాగు రైతు సమస్యలు సకాలంలో పరిష్కరించాలి



– సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ కెచ్చెల రంగారెడ్డి డిమాండ్

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ సం॥రం ఖరీఫ్ సాగు సీజన్లో వర్షాలు సకాలంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని నిపుణులు ప్రకటించటంతో జిల్లా రైతాంగం సాగుకు సన్నద్ధమైందని ఖరీఫ్ సాగు రైతు సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమయంలో రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని ప్రోత్సహించటం అవసరమని ముఖ్యంగా ప్రణాళికాబద్ధంగా పడ్డీలేని రుణాలు, అవసరమైన మంచి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా పేద, మధ్యతరగతి రైతులకు అందించాలని, అలాగే సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలని, సీజన్లోనే కనీస మద్దతు ధరలు కూడా స్వామినాథన్ సిఫారసుల ప్రకారం ప్రకటించాలన్నారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నది. మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులన్నీ సానుకూలంగా వుండటంతో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలతో సాధారణ వర్షపాతం నమోదవుతుందన్న వాతావరణ నిపుణుల ప్రకటనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో సహా, రాష్ట్ర రైతాంగానికి సంతోషం కలిగించే విషయమన్నారు. ఈ ఖరీఫ్ జూన్ ఒకటి రెండు వారాలలో రుతు పవనాలు విస్తరించి వర్షాలు కురుస్తాయన్న ప్రకటనతో రైతాంగం ఖరీఫ్ సాగు పనులకు సన్నద్ధం అవుతున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం గత సం॥రం అన్ని వంటలు కలిపి 4,59,793 ఎకరాల్లో సాగవగా, ఈ సం౹ఎరం 4,87,312 ఎకరాల్లో సాగవుతాయని ప్రకటించింది. కానీ, విత్తనాల సమస్య ముఖ్యమైంది. ఆ తరువాత రుణాలు. ఈ రెండింటి తరువాత మిగతావి ప్రభుత్వ లోపాలను అవకాశంగా తీసుకొని కల్తీ విత్తనదారులు వారి ఏజంట్ల ద్వారా రైతులకు ముందుగానే మోసపూరితంగా అంటగడుతున్నారని, వీటిని అరికట్టాలని కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు




చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – విత్తన డీలర్లు అనుమతి పొందిన కంపెనీల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ హెచ్చరించారు. చర్ల మండలంలోని విత్తనాల డీలర్లతో మంగళవారం సిఐ రాజువర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మాలని, రైతులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులు కూడా అనుమతి పొందిన విత్తన కంపెనీలకు చెందిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, గ్రామాలలో గుడ్డ సంచులలో విత్తనాలు అమ్మే వ్యాపారుల వద్ద కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను పంటకాలం పూర్తయ్యేంతవరకు తమ వద్దనే ఉంచుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులకు సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్, ఎస్ఐలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే..

–వర్షాకాలం అప్రమత్తంగా ఉండండి
–పాల్వంచ ప్రాజెక్ట్ రూరల్ సిడిపిఓ రేవతి



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) – ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి వారి చేతుల్లోనే ఉంటుందని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా బాలింతలు గర్భిణీలు వైద్య అధికారులు ఇచ్చే సూచనలు పాటించి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని పాల్వంచ ప్రాజెక్ట్ సిడిపిఓ రేవతి సూచించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాజెక్ట్‌పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం అంగన్వాడి కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి టేక్ హెూం రేషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ పరిధిలో ఉన్న గర్భిణీలు, బాలింతలు ఎప్పటికప్పుడు అంగన్వాడి ఉపాధ్యాయుల ఆరోగ్య సూచనలు సలహాలను పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని వర్షాకాలంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తలెత్తే రోగాలు పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. కాచి చల్లార్చిన తాగునీటిని సేవించాలని అతిగా చల్లని పదార్థాలు సేవించరాదని కొద్దిపాటిక వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీ విత్తనాలను విక్రయించండి.

టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలని మండల ఫెర్టిలైజర్స్ దుకాణాల యజమానులకు టేకులపల్లి ఎస్.ఐ. రహుప్ తెలిపారు. మంగళవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి, మిర్చి తదితర విత్తనాలు ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలుతీసుకుంటామని ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులకు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఫెర్టిలైజర్ షాప్ యజమానులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి...

–నివాళులు అర్పించిన యం ఎల్ ఏ జారే, పిడమర్తి రవి,



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక



శాసన సభ్యులు జారే ఆదినారాయణ, ఉద్యమ నాయకుడు, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి లు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యం ఎల్ ఏ జారే ఆదినారాయణ మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న పేద ప్రజల కోసం అన్నో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. ఈ క్రమంలోనే దేశ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో నేడు ఉచిత కంటి పరీక్షలు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – శరత్ మాక్స్ విజన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న విశ్రాంత ఉద్యోగుల భవనం లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయని శరత్ మాక్స్ విజన్ యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే వైద్యులు నిర్వహించబోయే కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఈనెల 24న మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 24న మండల ప్రజా పరిషత్ టేకులపల్లి మండల అధ్యకుల పదవికి ఎన్నిక ది మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఉదయము 11గంటలకు నిర్వహించబడునని మండల ప్రజా పరిషత్ అధికారి మంగళవారం తెలిపారు. ఏదేని కారణము చేత వాయిదా పడినచో 25.5.2024 ఉదయం 11.00 నిర్వహించావలసినడిగా తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశించినట్లు తెలిపారు.

# వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి..







దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పార్కలగండి గ్రామానికి చెందిన పూనెం చరణ్ అతని స్నేహితుడు పరషత్ రమేష్ తో ద్విచక్ర వాహన పై పార్కుల గండి నుండి పట్వారి కూడా వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో పూనెమ్ చరణ్ అక్కడికక్కడే మృతి చెందగా రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే గండుగులపల్లి గ్రామం నుండి ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై దమ్మపేట వస్తుండగా పట్వారి గూడెం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గొర్రె గుట్ట గ్రామానికి చెందిన కుంజా నాగేంద్రబాబు (19), గండుగులపల్లి గ్రామానికి చెందిన సోయం నాగేంద్రబాబు (19) , ఇద్దరు దుర్మరణం చెందగా ద్విచక్ర వాహనంపై ఉన్న మూడో వ్యక్తికి తీవ్ర గాయాలు అవటంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ రెడ్డి తెలిపారు.






# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారు

## -తీన్మార్ మల్లన్న విమర్శించారు



**వైరా.సూర్యమేజర్ న్యూస్ః-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసమర్ధత వల్లే ఉప ఎన్నిక వచ్చిందని అన్నారు ఎమ్మెల్సీ అయి గ్రాడ్యుయేట్లను నిరుద్యోగులను మోసం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేశారని విమర్శించారు గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు మొత్తం కుటుంబ పాలన నడిచిందని భూ కబ్జాలు నిధులు దుర్వినియోగం కేసులో కవిత అరెస్టయ్యారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు తనను గెలిపిస్తే నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్లకు అండగా నిలుస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట నర్సిరెడ్డి ,బొర్రా రాజశేఖర్, ఏదినూరి సీతారాములు పమ్మి అశోక్, దాసరి దానియేలు ,నియోజకవర్గస్థాయి నాయకులు గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

# మా బాబుకు ప్రాణం పోయండి

## - బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న బాలుడు
## - ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రుల వినతి..



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

రెక్కాడితే గాని డొక్కాని పేద కుటుంబం. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. పొద్దస్తమానం కూలి పనులు చేస్తే గాని పూట గడువని కుటుంబం. ఇంతలోనే వారి జీవితాన్ని విధి పగబట్టింది. ఆ ఇంట్లో 14 సంవత్సరాల బాలుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. కుమారుడి పరిస్థితి చూసి ఆ తల్లిదండ్రుల బాధ వర్ణాణతీతం. దాతలు సాయం చేసిన తన కుమారుడిని బతికించాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం చెందిన షేక్ ఖాసీం, సోందాబేగంల కుమారుడు ఉబేద్ (14) కొద్ది రోజుల కిందట అనారోగ్యానికి గురైనాడు. ఖమ్మంలో వైద్యుల వద్ద చూపించగా బ్రెయిన్ ట్యూమర్ అని నిర్ధారించారు. హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో అప్పు సప్పు చేసి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స కోసం రూ. 5 లక్షలు అవుతాయని తెలపడంతో తెల్లమొఖం వేశారు. అసలే పేద కుటుంబం అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలో అర్థం కాక తల్లిదండ్రులు కుమారుడి పరిస్థితిని చూస్తూ తల్లడిల్లిపోతున్నారు. దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్ పే నంబర్ 9603524949 చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారతరత్న రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమనీ అన్నారు.ఐటీ రంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చిన నాయకుడని కొనియాడారు.ప్రధానిగా రాజీవ్ గాంధీ భారతదేశాన్ని ఐటి, టెలికాం,అంతరిక్ష పరిశోధన రంగాల్లో అగ్రగామిగా నిలిపి భారతదేశంలో సాంకేతిక టెక్నాలజీ విప్లవాన్ని తీసుకొచ్చారని అన్నారు. రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలతో భారత దేశం ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో నిలిచింద న్నారు.భారతదేశ ఆదర్శ ప్రధానిగా గుర్తింపు పొందారన్నారు.భారత దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఆయన వేసిన పునాదులు నేటికీ చిరస్మరణీయ మన్నారు.భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చారని రాజీవ్ సేవలను గుర్తు చేశారు. రాజీవ్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, షేక్ ఇస్మాయిల్,కంచర్ల వెంకట నరసయ్య,అనుములు కృష్ణారావు, శీలం వెంకట్రాంరెడ్డి,,మైనార్టీ అధ్యక్షులు షేక్ జనీబాష, మల్లెల లక్ష్మణరావు, యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, పురుషోత్తమ రాజు,మొగిలి అప్పారావు,జంగా ప్రసాద్ రెడ్డి,బండ్ల ఆత్మప్రసాద్,యన్నం పిచ్చిరెడ్డి,బాబురావు, శీలం వెంకట రామిరెడ్డి, దుపుకుట్ల పుల్లారావు, బుర్రా నారాయణ,కొంగల రాజు,గుర్రాల పుల్లారెడ్డి, జానకి శివ,నర్సిరెడ్డి, వెంకట రత్నం,దేవరకొండ అనిల్ కుమార్, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, దేవరకొండ కొండ, సూరంసెట్టి రాజేష్, హనుమకొండ భార్గవ్, మెట్టు కృష్ణ,మెరి చెన్నయ, గుండ్ల రత్నబాబు, శ్రీను,షేక్ బాజీ,దేశపోగు రోశయ్య,పగిడిపల్లి స్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలను పరిశీలించిన అయిల్ ఫెడ్ మేనేజర్...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే21)ఖమ్మం జిల్లా అయిల్ ఫెడ్ మేనేజర్ భారతి మంగళ వారం సింగరేణి మండలంలోని పామాయిల్ తోటలను పరిశీలించారు.పామాయిల్ లో తీసుకోవల్సిన సస్యరక్షణ చర్యలను రైతులను వివరించారు.దేశంలో పామాయిల్ దిగుమతులను తగ్గించుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సీడీ అందిస్తూ పామాయిల్ పంటను ప్రోత్సహిస్తుందన్నారు.జిల్లాలో మరో అయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్థాపిస్తుందని దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పామాయిల్ రైతులకు ఎంతో ఉపయోగమన్నారు. సింగరేణి మండలంలో సుమారు 100 ఎకరాలలో ఫామాయిల్ సాగు చేస్తున్నాంన్నారు.సాగుకు అన్ని విధాల సహరిస్తామన్నరు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్,ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్,రైతులు ఆళ్ల సత్యనారాయణ,పాలిక కోటయ్య, యాకూబ్ పాషా,వడ్డే లక్ష్మణ్‌రావు, కోటయ్య, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే21) మండలంలోని ఉసిరికాయలపల్లి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం ఖమ్మంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాన్‌నాయక్ సమక్షంలో బోడా సెత్రాం,రెడ్డిబోయిన జగయ్య ఆధ్వర్యంలో చేరారు.పార్టీలో చేరిన వారిలో మొరపాక శ్రీనివాస్, పచ్చిపాల సైదులు ఉన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తి,నాయకులు గుగులోత్ రాజు తదితరులు ఉన్నారు.

# చనుమోలు మృతికి నామ సంతాపం - నివాళి





**సూర్య మేజర్ న్యూస్**

పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన కేటీపీఎస్ కాంట్రాక్టర్ చనుమోలు వెంకటేశ్వరరావు మృతి చెందగా , బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ధైర్యం చెప్పారు. చనుమోలు ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు రాజుగౌడ్, నల్లమల వేణు, చంద్ర వెంకటేశ్వర్లు, పరుచూరి వెంకటే శ్వరరావు,మోరంపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

## నీరుకొండ సతీష్ భౌతికకాయానికి నివాళులర్పించిన

### -జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు





ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండలం వనవారికృష్ణా పురం బిఆర్ఎస్ నాయకులు నిరుకొండ సతీష్ అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నివాళులర్పించారు. సతీష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన లింగాల, వారికి ధైర్యం చెప్పారు.

## సాంకేతిక విప్లవానికినాంది రాజీవ్ గాంధీ

### – గింజల నరసింహారెడ్డి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి అన్నారు.పరిధిలోని వెంకట్ రెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ%% అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్ గాంధీ కి చెందుతుందన్నారు. దేశంలో బీదరికాన్ని పారదోలిన నాయకుడని, భారతదేశం సాంకేతిక విప్లవానికి ఆధ్యులు నవభారత నిర్మాణ సారధి రాజీవ్ అని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలను భారతదేశానికి పరిచయం చేసిన భవిష్యత్తుకు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కంప్యూటర్లు భారతదేశానికి తీసుకువచ్చి దేశ అభివృద్ధికి బాటలు వేసిన అపర మేధావి అని, భావితరాలకు పూజ్యులు అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి అయిన దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన త్యాగధనులు భారతరత్న దివంగత నేత భారతదేశ మాజీ ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ ధమ్మాలపాటి వెంకటేశ్వర్లు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య యువజన కాంగ్రెస్ నాయకులు డి.రామకృష్ణ. బానోత్ నరసింహ నాయక్. గుజ్జర్లపూడి రాంబాబు. ధనియాకుల హనుమంతరావు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డి అనురాధ. సక్కుబాయి. బాణతు లక్ష్మా జక్కంపూడి వెంకటేశ్వర్లు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు

---

## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



-ఇంగిత జ్ఞానం లేని కేసీఆర్ ముక్కు నేలకు రాసినా.. ఈ విజయాన్ని ఆపలేడు

-లక్షకు పైగా మెజారిటీ పక్కా..

-ఈ ఉప ఎన్నిక సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలుసు

-బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

-ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

-పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి

-కేసీఆర్, కేటీఆర్ కుతంత్రాలు ఇకపై చెల్లవు: తీన్మార్ మల్లన్న

ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నెలకు రాసినా ఆపలేరని, లక్షా పాతికవేల మెజారిటీ తో ఘన విజయం సాధిస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. తీన్మార్ మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా.. జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు. భార్యాబిడ్డలను హింసించారని.. కేసీఆర్ కు ఇంగిత జ్ఞానం లేదని, ఆయన తీరును సమ సమాజం హర్షించదని తెలిపారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని.. కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు.

**బీజేపీకి ప్రజల కష్టాలు పట్టవు**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఆ తర్వాత ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, ఈ లోకసభ ఎన్నికల్లో ఉన్న కొద్ది సీట్లూ ఊడతాయని చెప్పారు.



**శీనన్నా.. చట్టసభకు తీసుకెళ్లన్నా: తీన్మార్ మల్లన్న**



" అన్నా.. పొంగులేటి శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి.. చట్టసభకు తీసుకెళ్లన్నా.." అని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని వేదికపై ఆప్యాయంగా కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్ తీన్మార్ మల్లన్న పట్ల కక్షపూరితంగా వ్యవహరించాలని, రోజుల తరబడి జైల్లో పెట్టి, భార్యా బిడ్డలకు మనశ్శాంతి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వారి కుతంత్రాలు చెల్లబోవని అన్నారు. బీఆర్ఎస్ పట్టభద్రులను రోడ్డున పడేసిందని, వారి స్వార్థానికే ఈ ఉప ఎన్నిక వచ్చిందని తెలిపారు.

**సర్కారు బడిలో చదివి సేవ చేస్తున్న..**

బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదవింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యా బోధన చేయిస్తున్నానని తీన్మార్ మల్లన్న అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచానని, కేసులకు బెదరలేదని, ప్రాణం ఉన్నంతవరకు జనం బాటలోనే నడుస్తానని అన్నారు. పట్టభద్రులు, ప్రజా సమస్యలను చట్టసభలో వినిపిస్తానని.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా







అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, సీపీఐ నాయకులు దండి సురేష్, పుచ్చకాయల కమలాకర్, లింగ వెంకటనారాయణ, జెడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రైట్ చాయిస్ అధినేత మె%శీ%డెం కిరణ్, నాయకులు చావా శివరామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, హరినాథ్ బాబు మద్ది వీరారెడ్డి మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, చింతమళ్ల రవి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, వీరెల్లి అప్పారావు, అంబంటి సుబ్బయ్య, బత్తుల కూర్మరావు, బోడ వెంకన్న, సురేష్ నాయక్, వెంపటి రవి, కిషోర్, కొడాలి గోవింద రావు, కొప్పుల అశోక్, గార్ల సతీష్, కుక్క మునేశ్ వందలాదిమంది పట్టభద్రులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ మేనేజర్‌ని కలిసిన లారీ,టిప్పర్ అసోషియోషన్ బాధ్యులు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

గత 7 రోజులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించిన లారీ,టిప్పర్ అసోషియేషన్ బాధ్యులు మంగళవారం హైదరాబాదులోని సింగరేణి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేంద్ర ని కలిశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులులోడింగ్ విషయంలో జరుగుతున్న పలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు.మార్కెటింగ్ మేనేజర్ ని కలిసిన వారిలో కొండపల్లి రమేష్ రెడ్డి , చిన్నంశెట్టి సూరిబాబు, కోట మోహన్ రావు, కొంపెల్లి భూ నిర్వాసితులు ఖలీల్ , బాజీ తదితరులున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎంఎల్ సి ఎన్నికలలో బీజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బోనకల్ లో మంగళ వారం భాజపా నాయకులు దేవకీ వాసుదేవరావు ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ ఉద్యోగులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. మండలంలోని పట్టభద్రులను కలిసి భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీతో శాసన మండల కి పంపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు జిడుగు వెంకటేశ్వర్లు, ఓబిసి మండల అధ్యక్షులు మరీదు పరుశురాం, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు భూక్యా సైదా తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ మేనేజర్ ని కలిసిన లారీ,టిప్పర్ అసోషియోషన్ బాధ్యులు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

గత 7 రోజులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించిన లారీ,టిప్పర్ అసోషియేషన్ బాధ్యులు మంగళవారం హైదరాబాదులోని సింగరేణి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేంద్ర ని కలిశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు లోడింగ్ విషయంలో జరుగుతున్న పలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు.మార్కెటింగ్ మేనేజర్ ని కలిసిన వారిలో కొండపల్లి రమేష్ రెడ్డి , చిన్నంశెట్టి సూరిబాబు, కోట మోహన్ రావు, కొంపెల్లి భూ నిర్వాసితులు ఖలీల్ , బాజీ తదితరులున్నారు.

# దేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు రాజీవ్ గాంధీ

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్**

**-రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు**



ఖమ్మం, (సూర్య బ్యూరో):

భారత దేశ సాంకేతిక అభివృద్ధికి బీజాలు వేసిన గొప్ప పరిపాలన దక్షుడు దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కొనియాడారు. మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు.అంతే కాకుండా భారతదేశానికి ఒక దిక్సూచిగా గాంధీ కుటుంబ సంభ్యులు నిలిచారని, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ పుట్టిన కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది కూడా రాజీవ్ గాంధీ నేనని చెప్పుకొచ్చారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి దేశానని ముందకు నడిపించారని అన్నారు. ఆయన సాధించిన ఘనత నేటికీ స్ఫూర్తి దాయకం అని ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్, జిల్లా ఓ.బి.సిసెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మి డి శ్రీనివాస్ యాదవ్,కామా అశోక్, గద్దం వెంకటయ్య,మహమూద్, నగర కాంగ్రెస్ ఎస్టీ. ఓ .బి.సి., సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, బాణాల లక్ష్మణ్, రజి, సూకారపు వేంకటేశ్వరావు,యాసబోయిన శ్రీశైలం, వాసీం, బండి నాగేశ్వరరావు, అబ్దుల్ రెహమాన్, అంజానికుమార్, కందుల రామారావు, ఫరీద్ ఖాద్రి, దివ్యా, ప్రతిభరెడ్డి, కొటేరు వెంకటనర్సిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మహర్దశ.!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



అంగన్వాడీ కేంద్రాల్లోని టీచర్లు,ఆయాల రిటైర్మెంట్ ప్రక్రియకు రాష్ట్ర మహిళా అభివృద్ధి శాఖ ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల (ఆయా) వివరాలను ప్రాజెక్టుల వారీగా, వారి పుట్టిన తేదీ, వయస్సు తదితర వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో జిల్లా సంక్షేమశాఖ అధికారి నుంచి క్షేత్రస్థాయిలో శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి(సీడీపీఓ) ద్వారా సేకరిస్తోంది.గతంలోనే అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఉద్యోగ విరమణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రయత్నించినా.. వారు రిటైర్మెంట్ సమయానికి ఇచ్చే ప్యాకేజీపై రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. దీంతో గత కొన్నాళ్లుగా రిటైర్మెంట్టీచర్లు, ఆయాలరిటైర్మెంట్లు నిలిచిపోయాయి. గత మార్చి నెలనుంచి ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్లు ప్రారంభం కావడంతో అంగన్వాడీ టీచర్లు, ఆయాల వయస్సు 65 ఏళ్లు నిండితే వారికి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందుకోసమే జిల్లానుంచి టీచర్లు, ఆయాలకు సంబంధించిన వివరాలు, వారి పుట్టిన తేదీ వివరాలను ఒక ప్రొఫార్మాలో తీసుకుని సిద్ధం చేశారు.ప్యాకేజీపైనే అభ్యంతరాలు..! అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రిటైర్మెంటుకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించే అంశం లేకపోవడంతో వారికి ప్యాకేజీని అందించి వారి వయస్సు 65 ఏళ్లు దాటితే రిటైర్మెంట్ చేయాలని భావిస్తోంది.పోస్టుల ఖాళీలను భర్తీ చే స్తామని అధికారులు చెబుతున్నా ఆ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఖాళీగా ఉన్న కేంద్రాలను సమీపంలోని ఇతర అంగన్వాడీ టీచర్లకు అప్పగించి నిర్వహిస్తున్నారు. పౌష్టికాహారం అందించే టీచర్లకు.. వారి కేంద్రంతోపాటు మరో కేంద్రానికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడం వల్ల రెండు కేంద్రాల్లో పూర్తిస్థాయి విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుతం ఉన్న ఖాళీల ను భర్తీ చేస్తే టీచర్లు, ఆయాలు రిటైర్ అయినా కొంత ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది.

# గిరిజన బిడ్డకు డాక్టరేట్

**-మండల వాసి విజయలక్ష్మి కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్**

**-సామాజిక ఉద్యమ నాయకురాలు విజయలక్ష్మి ఉస్మానియా డాక్టరేట్**



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

మండలంలోని గైగోళ్లపల్లి పంచాయతీ పరిధిలోని హత్యతండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిరిజన నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ సతీమణి, సామాజిక ఉద్యమ నాయకురాలు విజయలక్ష్మి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగంలో డా. ధర్మా నాయక్ పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్రంలో మీ-సేవా యొక్క సర్వీసుల ద్వారా వినియోగదారుల సంతృప్తి" అనే అంశం మీద చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. బోడియతండాలో ఒక వ్యవసాయ కుటుంబంలో భూక్యా లాడియా వీరమ్మ దంపతులకు జన్మించిన భుక్యా విజయలక్ష్మి ప్రాథమిక విద్యను బోడియతండా ప్రభుత్వ పాఠశాలలో, ఉన్నత విద్యను 10 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తూ వస్తూ కూసుమంచి మండల కేంద్రంలోని ప్రజ్ఞ స్కూల్ లో, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు ఖమ్మంలోనే వాణి జూనియర్ కళాశాల, ఆర్.జె.సి డిగ్రీ కాలేజీలో పూర్తి చేశారు. ఆ తర్వాత నిజాం కాలేజీ హైదరాబాద్ లో ఎం.కాం. పిజిను అభ్యసించి ఉస్మానియా యూనివర్సిటీలో లైబ్రరీ సైన్స్ డిగ్రీ కూడా సాధించారు. నేడు అదే యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో పీహెచ్డీ పట్టా అందుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి అయ్యాక వైవాహిక జీవితాన్ని అనుభవిస్తూ, ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ తన కర్తవ్యాన్ని మరిచిపోకుండా పీహెచ్డీ పట్టా సాధించిన విజయలక్ష్మి పై తండావాసులు, సహచరులు, పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో విజయలక్ష్మి మాట్లాడుతూ నా పరిశోధనకు సహాయపడ్డ నా కుటుంబ సభ్యులకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.